RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి96 పేజీలు 04 శనివారం20సెప్టెంబర్2025



## బేకార్ పార్టీలను తరిమికొట్టాలె

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తు కు ఓటేసి ఢిల్లీకి చెందిన బేకార్ పార్టీలను తరిమికొట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్సోళ్ల మాయమాటలు నమ్మితే నిండా మునుగుడు తప్పా ఒరిగేదేమీ ఉండదని స్పష్టం చేశారు. 24 నెలల్లో హైదరాబాద్‌లో ఒక్క గుంతపూడ్చని, ఇటుక పెళ్ల పేర్చని సీఎం రేవంత్‌రెడ్డి.. హైడ్రా తెచ్చి వేలాది పేదల ఇండ్లను నేలమట్టం చేశారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఇందిరమ్మ రాజ్యామా? కనీసం ఒక్క బ్రిడ్జ్ అయినా కట్టావా? అండర్ పాసైనా అందుబాటులోకి తెచ్చినవా? ఫ్లై ఓవర్‌కైనా ముగ్గుపోసినవా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.



## తెలంగాణలో రెండు కొత్త పథకాలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రెండు కొత్త పథకాలు ప్రారంభించింది. మైనారిటీల సంక్షేమం కోసం ఈ రెండు కొత్త పథకాలు ఉద్దేశించారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పేరుతో.. ఒంటరి మహిళలు, వితంతువులకు రూ.50వేలు ఆర్థిక సాయం ఈ పథకం ద్వారా అందిస్తారు.ఇక, రెండోది.. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి.. వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ.లక్ష గ్రాంట్‌తో మోపెడ్స్ అందిస్తారు. ఈ పథకాలకు అక్టోబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## ఇందిరా మహిళా శక్తితో పేదరికం నిర్మూలన

### హైదరాబాద్లో మహిళా సంఘాలకు మరిన్ని స్థలాలు

మన సాక్షి గొంతుక డెస్క్ హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్ మాదిరిగానే హైదరాబాద్లో మరిన్ని స్థలాలను మహిళా సంఘాలకు కేటాయిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ప్రకటించారు.మహిళా సంఘాలకు రూ.27 వేల కోట్ల రుణాలు ఇచ్చాంప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ.27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు.

## వాళ్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే

మన సాక్షి గొంతుక డెస్క్పార్టీ ఫిరాయింపుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే అని తేల్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.ఎమ్మెల్యేలకు కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదన్నారు. ఆ కండువాలో ఏముందో వారికి తెలియదని.. తమకు 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లుగా హరీష్ రావు అసెంబ్లీలో ఆన్ రికార్డు చెప్పారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్టమైన విధానాలు లేవని గుర్తు చేశారు.



## టికెట్ ఛార్జీలు పెరగలేదు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. దసరా స్పెషల్ సర్వీసుల్లోనే జీవో ప్రకారం ఛార్జీలు సవరించినట్లు తెలిపింది.పండుగల నేపథ్యంలో బస్సు టికెట్ ఛార్జీలను పెంచుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది.టికెట్ ఛార్జీలు పెరిగాయనే ప్రచారంపలో ఏమాత్రం వాస్తవం లేదు.. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరించినట్లు తెలిపింది.

## ఈనెల 21న శంకర్‌పల్లికి రానున్న టాలీవుడ్ సినీ
# హీరో డా. సుమన్ గౌడ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఈనెల 21న ఫస్ట్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ డెమో కప్-2025 కార్యక్రమం శంకర్‌పల్లి మునిసిపల్ పరిధి మణిదీపిక గార్డెన్ లో జరగనుందని చీఫ్ ఆర్గనైజర్, డిఎస్ఎస్ కెఏ ఫౌండర్ ప్రెసిడెంట్ కుషాల్ గడ్డం తెలిపారు. కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సినీనటుడు, లెజెండ్ డా. సుమన్ గౌడ్ రానున్నారని చెప్పారు. హీరో అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కుషాల్ కోరారు.



# మహాలింగాపురం గ్రామంలో బిజెపి నాయకుల స్వచ్ఛభారత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్‌పల్లి మండల మహాలింగాపురం గ్రామంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించి, మరల మొక్కలను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, కందాడ ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ చారి, మాణిక్ రెడ్డి, నర్సింలు ఉన్నారు.



## శంకర్‌పల్లి పట్టణ పరిధిలో ప్రధాన రోడ్లకు
# మరమ్మతులు చేయండి:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డు, ఫతేపురం రోడ్లకు మరమ్మతులు చేయాలని స్థానిక బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి గుంతలు పడ్డ రోడ్లను పరిశీలించారు. మున్సిపల్ అధికారులు ప్రజల వద్ద పన్నులు వసూలు చేయడం పైన ఉన్న శ్రద్ధ, పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శూన్యం అని ఆరోపించారు. వెంటనే రోడ్ల శాఖ, మున్సిపల్ అధికారులు గుంతలపడ్డ రోడ్లను బాగు చేయాలని, లేకపోతే ప్రజల తరఫున రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దేవ ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షుడు లోకేష్, రామ్మోహన్ రెడ్డి, వీరేందర్, లోకేష్, బూత్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, మైనార్టీ నాయకుడు రుక్మద్దీన్, గణేష్ ఉన్నారు.

## హైదరాబాదులో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మనోహర్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుహైదరాబాద్ తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్




మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ ఏరియా. ఉమ్మడి జిల్లా సదస్సుకు రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య సమావేశం రామగుండంలో జరిగింది. సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికల సంఘం పూర్తి స్థాయిలో వైఫల్యం చెందింది. ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం బిజెపి కనుసన్ను ల్లో పనిచేస్తున్నది. ఎస్ ఐ ఆర్ ను దేశవ్యాప్తంగా ప్రవేశ పెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది ప్రశ్నించే గొంతు లేకుండా అక్రమ కేసులు పెడుతూ అణచివేసే విధానాన్ని అనుసరిస్తున్నది. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను గిరిజనులను చిత్రహింసలకు గురిచేస్తూ ఎన్కౌంటర్ల పేట చంపుతున్నది. ట్రంపు బెదిరింపులకు తలొగ్గుతూ మేకపోతు గాంభీర్యాన్ని మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్నది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డ వాతావరణం ఉన్నది. ఈ విషయాలపై ప్రజలకు వివరించేందుకే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో అంతర్గాం మండలం పెద్దంపేటలో ఈనెల 23వ తేదీన కరీంనగర్ ఉమ్మడి జిల్లా సదస్సును నిర్వహిస్తున్నాము సదస్సుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు , మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమ,నంది రామయ్య ,హాజరవుతున్నారు. సదస్సు ను జయప్రదం చేయాల్సిందిగా అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య. గూడూరు వైకుంఠం. ఈసంపల్లి రాజేందర్, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, బుశిపాక దేవయ్య, కలవల రాయమల్లు, పెండ్యాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు



# లేఅవుట్ కాలనీ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని// రామగుండం కార్పొరేషన్ ఏరియా నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దుర్గా నగర్ లేఅవుట్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సౌకర్యార్థం స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, కాలనీ అంతటా ఆడియో సిస్టమ్ అమర్చడం మరియు స్థానిక ప్రజలకు అవసరమైన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మండపం నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "ప్రజల భద్రత, సౌకర్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత. ప్రతి కాలనీలో ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రావాలి. మీ సూచనలు, అవసరాలు ఎప్పటికప్పుడు తీర్చడమే నా బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి రవీందర్ రెడ్డి . మడత.ఏ ఎస్ పి రమేష్. అమరేందర్ జనగామ సంపత్, బాలసాని గౌడ్. పందిళ్ళ బుచ్చిరెడ్డి. కాలనీ కమిటీ సభ్యులు, మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే అభినందించారు. అభివృద్ధి, భద్రత, సౌకర్యాల కలయికతో దుర్గా నగర్ లే%-%అవుట్ శకాలనీ మరింత ఆధునికంగా తీర్చిదిద్దబడనుంది.



# దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని. కార్పొరేషన్ ఏరియా . సప్తగిరి కాలనీ లో గల హాజ్రత్ తాజుద్దీన్ బాబా దర్గాలో ఈ రోజు చాబ్బిస్ సందర్భంగా ఘనంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొని భక్తులతో కలిసి ప్రార్ధనలు చేశారు. మనాలి ఠాకూర్ ఈ సందర్భంగా దర్గాకు విచ్చేసిన భక్తులను ఆప్యాయంగా పలకరించి, దేశం అభివృద్ధి, ప్రజల సౌభాగ్యం మరియు అందరి ఆరోగ్య క్షేమాల కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## స్వదేశీ సాంకేతికతకు అండగా నిలిచిన
# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని// భారత స్వదేశీ ఆవిష్కరణలు, స్వావలంబన దిశగా సాధించిన విజయాలను ప్రతిబింబించేలా సెంట్రల్ సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఆర్గనైజేషన్ (సిఎస్ఐ ఆర్%-%సి ఎస్ ఐ ఓ) ఆధ్వర్యంలో టెక్నాలజీ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రదర్శనలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీతో కలిసి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన స్వదేశీ టెక్నాలజీలు జాతీయ ప్రగతికి, గ్రామీణ పరిశ్రమల ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. పరిశోధన, పారిశ్రామిక అమలు, పాలసీ రూపకల్పన మధ్య బలమైన అనుసంధానం ఉండాలని, అప్పుడు మాత్రమే దేశ అభివృద్ధి వేగవంతమవుతుందని సూచించారు. గ్రామీణ పరిశ్రమలు, సాధారణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే టెక్నాలజీల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు.
ప్రదర్శనలో ఆప్టికల్, ఎలక్ట్రో-మెకానికల్ సిస్టమ్స్, హెల్త్‌కేర్ టెక్నాలజీస్, పర్యావరణ పరిశీలన పరికరాలు, స్మార్ట్ సెన్సార్స్, ఆటోమేషన్ వ్యవస్థలు వంటి 200కు పైగా ఆవిష్కరణలు ప్రదర్శించబడ్డాయి.
సిఎస్ఐఆర్ అధికారులు స్వదేశీ టెక్నాలజీ జాతీయ భద్రతను బలోపేతం చేయడంతో పాటు, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి, నూతన వ్యాపారావకాశాలు, నైపుణ్యాల పెంపు, ఉపాధి సృష్టి సాధ్యమవుతుందని వివరించారు.



## ఎస్సీ ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్యను కలిసిన అంబేద్కర్ మాల సంక్షేమ సంఘం సభ్యులు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 19
మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ను కలిశారు , చేగుంట లో గత కొన్ని సంవత్సరాల నుండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఏదన్నా సమస్యేలు వస్తే చర్చించుకోవడానికి కమిటీ హాలు లేక స్కూల్ ల దగ్గర చెట్ల దగ్గర చర్చించుకోవడం అవుతుంది కాబట్టి మా యందు దయవుంచి కమిటీ హాల్ మంజూరు చేయవలసిందిగా ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య కు మెమోరన ఇవ్వడం జరిగింది తను స్పందించి వెంటనే మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కర్నే రాములు, సిరిగోజి రమేష్, సిరిగోజి రవి, కర్నే లచ్చయ్య, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, వెంకటేష్, బాలు, నాగరాజు, ప్రసాద్, బాబు, లలిత, తదితరులు పాల్గొన్నారు,

## దళిత మహిళ ఆత్మహత్యకు బాధ్యురాలైన కార్యదర్శి ని సస్పెండ్ చేయండి

# బాధిత కుటుంబాన్ని ఆదుకోండి




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 19మెదక్ జిల్లా చేగుంట మండలం పొలం పల్లి గ్రామానికి చెందిన కొండి లక్ష్మి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరికి తెలిసిందే కొండి లక్ష్మి ఆత్మహత్యకు కారణమైన పంచాయతీ కార్యదర్శి ప్రవంతి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడంతో నేడు పొలంపల్లి గ్రామానికి ఎస్సీ ఎస్టీ చైర్మన్ కమిషన్ బకీ వెంకటయ్య చేరుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి విచారించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో ఉద్యోగాలు చేసుకోవాలని స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ఎస్సీ ఎస్టీ వారిని చిన్నచూపు చూడడం చాలా బాధాకరమని ఆయన అన్నారు పంచాయతీ కార్యదర్శి ప్రవంతిని సస్పెండ్ చేసి విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి ఇవ్వాల్సిన 4 లక్షల 25 రూపాయలు వెంటనే అంది ఇవ్వాలని ఆయన ఆదేశించారు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో మాత్రమే విధులు నిర్వహించాలని విధులను దుర్వినియోగం చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు జిల్లా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నివేదిక పంపాలని తెలిపారు, మృతురాలి కుటుంబానికి ఏదైతే ఎకరం పొలం ఇస్తామని చెప్పారో అది వెంటనే వారికి ఇవ్వాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్, సిఐ వెంకట రాజా గౌడ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎస్సై చేతన్య కుమార్ రెడ్డి, ఎంపీఓ నరేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు కొండి స్వామి, బాల్ రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## ఉచిత కంటి వైద్య శిబిరం అనూహ్య స్పందన

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో లయన్స్ క్లబ్ గొల్లపెల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.గొల్లపెల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముసుగు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ప్రారంభించారు. కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు 85 హాజరు కాగా పరీక్షలు నిర్వహించి ఇందులో 50 మందిని కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు నిశాంత్ రెడ్డి,భీమ సంతోష్, వెంకటస్వామి, బల భక్తుల కిషన్, గంగారెడ్డి, బోల్లం రమేష్,తాడూరి సత్యనారాయణ, సంపత్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు



## పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్ ను ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జారీ చేసారు.పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ సస్పెండ్ కావడంతో, మేడిపల్లి నాయబ్ తహసీల్దార్ గా పని చేస్తున్న ఆనంద్ కుమార్ ను పెగడపల్లి ఫుల్ అడిషనల్ ఛార్జ తహసీల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు పెగడపల్లి ఫుల్ అడిషనల్ ఛార్జ్ తీసుకున్న ఆనంద్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు వారు మాట్లాడుతూ భూభారతి, ఇతర సర్టిఫికెట్లు,వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు.



## అంబేద్కర్ సాక్షిగా... చెత్త కుప్పలు

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ లో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ....అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చెత్త కుప్పలు %–% మాజీ మేయర్ మాజీ డిప్యూటీ మేయర్ ఊరిలోనే బాలాపూర్ దురవస్థ! అధికారులు %–% మాజీ ప్రజాప్రతినిధులు కళ్ళు మూసుకున్నారా?బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో పరిస్థితి తీవ్రంగా దారుణంగా ఉంది. సాక్షాత్తు అంబేద్కర్ విగ్రహం ఎదుటే చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. వీధులు బురదతో నిండిపోయి, డ్రైనేజీ లీకేజీలు పూడ్చక ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులోకి నెడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దయనీయమైన పరిస్థితి ఉన్నా %–% ఈ ఊరిలోనే నివసించే మాజీ మేయర్ ఏం చేస్తున్నారు? మాజీ డిప్యూటీ మేయర్ ఈ దురవస్థ చూడరా? మాజీ కార్పొరేటర్లు ఇప్పటికీ ప్రజల కోసం బదులు చెప్పలేరా?ప్రజలు ఎన్నుకున్న వారే తమ ఊరి సమస్యలు చూసుకోలేకపోతే ప్రజలకు ఏం ఉపయోగం?అధికారులు బాధ్యతారాహిత్యంగా కళ్ళు మూసుకొని కుర్చీల్లో కూర్చుని జీతాలు వసూలు చేసుకుంటున్నారు. ప్రజలు పన్నులు కట్టేది చెత్త కుప్పల్లో, మురికిలో జీవించేందుకాప్రజా సమస్యలపై స్పందించని అధికారులు, నోరు మూసుకున్న మాజీ ప్రజాప్రతినిధులు వెంటనే మేల్కొని పనిచేయాలి. లేకపోతే ప్రజలే మీకు బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.



## కస్తూరిభ గాంధీ బాలికల పాఠశాలలో బతుకమ్మ సంబరాల్లో

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూరిభ గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిధిగా సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. వారు మాట్లాడుతూ బతుకమ్మ సంబరాల ప్రముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పాఠశాలకు సంబందించిన పలు సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఎంపిటిసి అనుమాలా మంజుల, బీసీసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఎంపిడిఓ కృపాకర్, ఎస్సై ఉమాసాగర్, ఆర్.ఐ రాజేశ్వరి, స్కూల్ ఇంచార్జి జ్యోతి, పాఠశాల సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్లో సమస్యలను పరిష్కరిస్తా

### : చైర్‌పర్సన్ గోవిందమ్మగోపాల్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మార్కెట్ లో ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. విడతలవారీగా మార్కెట్లో ఉన్న అన్ని సమస్యలను తీరుస్తానని చైర్పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, డైరెక్టర్లు యాదిరెడ్డి, ప్రశాంత్, సర్తాజ్, సుశీలశంకర్ ఉన్నారు.

## మోట కొండూరులో నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభం

### ప్రజలకు ప్రభుత్వానికి వారదులే-జర్నలిస్టులుబీర్ల ఐలయ్య





సెప్టెంబర్19మన సాక్షి గొంతుక మోటకొండూర్ మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్– ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారది పత్రికలేనని,నిజాయితీగా నిర్భయంతో విలేకరులు పనిచేసి సమాజంలోని కుల్లు కుతంత్రాలను వెలికి తీయాలని,సమాజంలో విలేకరులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో కాలం వెళ్ళదీస్తున్నారని,ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు, మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించడంలో పార్టీలకతీతంగా కృషి చేయాలని అన్నారు, మోటకొండూర్ లో విలేకరులకు కేటాయించిన ప్లాట్ల సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్,ప్రదాన కార్యదర్శి గుర్రాల నాగరాజు,జాయింట్ సెక్రటరి సూదగాని నవీన్ గౌడ్, సహాయ కార్యదర్శులు కోల పరుషరాములు,పుల్లె నరేష్ యాదవ్,కోషాదికారి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టికొప్పుల శ్రీనివాస్,వివిద శాఖల అధికారులు,వివిద పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు,




## స్వచ్ఛత అందరి బాధ్యత: శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): స్వచ్ఛత అందరి బాధ్యత అని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల మహారాజ్ పెట్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పారిశుద్ధ్యం, మొక్కలు నాటుట కార్యక్రమాలను ఉపాధ్యాయులు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని ఎంపీడీవో చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, సెక్రెటరీ ఉన్నారు.

## దసరా ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించాలి

### అన్ని ఏర్పాట్లు చేయాలి, ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

మన//సాక్షి// గొంతుక// గోదావరిఖని//దసరా ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ కోరారురామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ , దసరా పండుగలను ప్రజలు ఉత్సాహంగా ,ఉల్లాసంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేయడానికి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు , విభాగాలు తగు ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో గత ఏడాది గోదావరి ఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో విజయదశమి రోజున ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు రోడ్లను తవ్వుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. నగరంలో జరుగుతున్న ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరిస్తున్న అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గడువు తక్కువగా ఉన్న%శీ%దున ఏర్పాట్లు వేగిర%శీ% చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ ఏర్పాట్లు పర్యవేక్షి%శీ% చాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ఱ% రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , జెన్ కో , ఎన్ పి డి సి ఎల్ , పోలీస్ తదితర అన్ని విభాగాల సహకారంతో బతుకమ్మ పండుగ , దసరా ఉత్సవాల నిర్వహణకు కు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. బతుకమ్మ ఆడే , నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం , కీలక ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గోదావరి నది వద్ద కూడా అన్ని విభాగాల సహకారంతో నిమజ్జన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎ సి పి ఎం . రమేష్ , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం , లలిత్ కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి , డి జి ఎం సివిల్ వర ప్రసాద్ , ఆర్ ఎఫ్ సి ఎల్ మేనేజర్ శుక్లా , వంశీ కృష్ణ , టి జి ఎన్ పి డి సి ఎల్ . డి ఇ ప్రభాకర్ , ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు , రమేష్ , జిల్లా మత్స్య శాఖాధికారి నరేష్ కుమార్ , నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , డిప్యూటీ తహశీల్దార్ బి . లక్ష్మీ , ఫైర్ ఆఫీసర్ రాజేశ%శీ%, ఎన్ టి పి సి అధికారులు సూర్య నారాయణ , కార్తీక్ , వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనా రెడ్డి , ట్రాఫిక్ సి ఐ రాజేశ్వర్ రావు , ఎస్ ఐ హరి శంకర్ , సింగరేణి అధికారులు రవీందర్ రెడ్డి , శ్రావణ్ కుమార్ , మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , ముస్తాఫా , నాయకులు తానిపర్తి గోపాల్ రావు , ప్రకాష్ , రమేష్ , రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బిజెపి నూతన బూత్ అధ్యక్ష కార్యదర్శుల కమిటీ ఎన్నిక

సెప్టెంబర్19మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)మండలంతుక్కాపూర్ గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో తుక్కాపురం బూత్ అధ్యక్షునిగా సంఘపాక రాజమల్లు,బూత్ కార్యదర్శిగా జగదీష్ ముదిరాజ్,లాభార్ది ప్రముఖ నెమ్మాని మధు,మనకి బాత్ ప్రముఖ మల్లెల వెంకన్న,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ ఏ మల్లేష్,పోలి ఏజెంట్స్ ఏం నరేష్,ఆర్ గిరిబాబు,సభ్యులుగా అఖిల్,సతీష్,వెంకన్న,నరసింహాచారి,స్వామి ని నియమించడం జరిగింది,అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ వారికి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,గజరాజు కాశీనాథ్ అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రేగటి మచ్చగిరి,బండారు సాయి తదితరులు పాల్గొన్నారు,

## 58 లక్షలతో ఏడు ఆటోలను ప్రారంభం చేసిన ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని. నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ మున్సిపల్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో15వ ఆర్థిక సంఘం నిధులు రూపాయలు 58 లక్షలతో ఏడు చెత్త ఆటోలను మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించడం జరిగిందిప్రతి గడప ప్రతి గల్లీ మనదిగా భావించి పని చేయాలి ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలి ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కోరారు . రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏడు స్వచ్ఛ ఆటో లను ఎం ఎల్ ఎ ప్రారంభి%శీ%చారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు రెసిడెన్సియల్ వెల్ఫేర్ సొసైటీ లు ఏర్పాటు చేసుకొని సమష్టిగా కృషి చేసి తమ ప్రాంతాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. చెత్త బయట పడ వేయకుండా ఇంటి డబ్బాలో వేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 58.00 లక్షలు వెచ్చించి ఏడు ఆటోలను కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎం ఎల్ ఎ ,ప్రత్యేకాధికారి ఆదేశాల ప్రకారం ప్రతి డివిజన్ కు ప్రత్యేకంగా ఒక స్వచ్ఛ ఆటో కేటాయించి చెత్త ఎప్పటికప్పుడు తరలించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఇ ఇ. పి వి రామన్ , కాంగ్రెస్.పలువురు నాయకులు మహంకాళి స్వామి. రాజిరెడ్డి రమేష్ తానుపర్తి గోపాల్ రావు. మడిపల్లి మల్లేశం. సాంబమూర్తి.ముస్తఫా తదితరులు పాల్గొన్నారు .

## పిఎసిఎస్ 49 వ సర్వసభ్య సమావేశం



సెప్టెంబర్19మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో పిఎసిఎస్ 49వ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు జిల్లాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరము పంట రుణములు 741,029 లక్షల రూపాయలు వసూలు కాబడి తిరిగి పంచడం జరిగింది,ఖరీఫ్లో అప్పు పొందిన వారు మార్చిలోపు,రబిలో అప్పు పొందిన వారు జూన్ లోపు, వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరుచున్నాము,కొత్త సభ్యులు 78 మందికి 85 లక్షలు పంపిణీ చేయడం జరిగింది,వ్యవసాయ అధికారుల సహాయంతో ఎరువులు విత్తనములు అమ్మకం జరిగినది,అలాగే అలాగే వడ్ల కొనుగోలు1,59,844,40 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగింది,ఇందుకు గాను మనకు 51,15 లక్షలు రాబడి జరిగింది,మొత్తం సంఘ సభ్యులు7250 మంది మొత్తం అప్పు పొందిన సభ్యులు1109 మంది సభ్యులు ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది సభ్యులు లబ్ధి పొందారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు గంధ మల్ల జహంగీర్,డైరెక్టర్స్,నోముల వెంకట్ రెడ్డి,బొరిగి వెంకటయ్య,ఎగిరి యాదయ్య,వనం యాదయ్య,నార్కట్పల్లి మల్లమ్మ,పుట్ట నిర్మల,కూరెళ్ల శ్రీరాములు,తండా నరసయ్య,ఎండి మహబూబ్,మల్లెల రామచంద్రయ్య,పంజాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు,

## ఆరు సంవత్సరాల కల నిజమైంది

### సుల్తాన్‌పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం కావడంతో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు ఉదయం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సు కు డ్రైవర్, కండక్టర్, మరియు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు శ్రీరాములుని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలను విన్నప్పుడు స్పందించటమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలు 6 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం నా కర్తవ్యం అని...ఇది ఒక ప్రారంభం మాత్రమే %-% గ్రామ అభివృద్ధి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉంది," అని పేర్కొన్నారు. ఈ బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోకల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందెల శ్రీరాములు అని ఆయన చేసిన నిరంతర కృషి, సంబంధిత అధికారులతో అనుసంధానం, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత ఫలంగా, ఈ రోజు సుల్తాన్‌పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ ,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ షాపు ను ప్రారంభించిన కెహెచ్ఆర్




సెప్టెంబర్19మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలం మొరిపిరాల గ్రామం మధిర ఎలుక బావి కి చెందిన సామ బాలక్రిష్ణా రెడ్డి నూతనంగా సురక్షా మెడికల్ షాపు ను,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డితో మేడిపల్లి లో ప్రారంభించారు, ప్రారంభోత్సవానికి హాజరైన వారు ఆత్మకూరు సర్పంచుల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్,బీఆరెస్ పార్టీ మండల నాయకులు గనగాని మల్లేష్ గౌడ్,ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు, ఆత్మకూరు పట్టణ బీఆరెస్వి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,యాస మహేందర్ రెడ్డి,యాస శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు,



## మరకత లింగేశ్వరుడి సేవలో ఎన్నారై కట్ట శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శు క్రవారం 26 సంవత్సరాలుగా అమెరికాలో స్థిరపడ్డ ఎన్నారై కట్టా శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి లు ఎన్నారైను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఎన్నారై మాట్లాడుతూ మరకతలింగాన్ని దర్శించుకోవడం నా జన్మ ధన్యమైందన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయిశివ, కమిటీ సభ్యులు ఉన్నారు.



## పి ఏ సి ఎస్ చైర్మన్ ను సన్మానించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 19 చేగుంట మండల కేంద్రంలో మాజీ సొసైటీ చైర్మన్ సొసైటీ సీనియర్ సభ్యులు అయిత రఘురాములు మరోసారి రాష్ట్ర ప్రభుత్వం నూతన చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నియామకం చేసిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,పి శంకర్, హాస్టల్ వార్డెన్ రమేష్, వంజరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అయిత వెంకటలక్ష్మి, కటికే హరి శంకర్, సీఈవో సందీప్, గౌడ సంఘ నాయకులు బాలరాజు గౌడ్ తదితరులు ఉన్నారు

## ఈనెల 21న శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో శుక్రలక్ష్మీ మహా హెూమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ఈనెల 21 ఆదివారం భాద్రపద అమావాస్య సందర్భంగా ఉదయం 10 గంటల 45 నిమిషాలకు శుక్రలక్ష్మి మహా హెూమం ఉంటుందని ఆలయ ధర్మాధికారి మాధవరెడ్డి తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ భక్తులు ఆలయానికి వచ్చేటప్పుడు తొమ్మిది రూపాయి నాణెములు తీసుకు రాగలరని, అట్టి నాణెములు హెూమంలో వేసి తదనంతరము రామేశ్వర సముద్రంలో కలుపబడునని చెప్పారు. హెూమం అనంతరం భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని హెూమం కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.



## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఎమ్మెల్యే, సంబంధిత మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తరువాత విద్యార్థులతో సబితా ఇంద్రారెడ్డి మాటామంతీ జరిపి, పాఠశాలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఇవ్వాలి కానీ, దొడ్డు బియ్యాన్ని వాడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. "సన్న బియ్యం అందిస్తున్నామని అబద్ధాలతో బ్రతికిస్తున్న రేవంత్ సర్కార్ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు క్షీణిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం సరఫరా చేసే వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో, స్వంతంగా ఖర్చు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్న పరిస్థితి ఉందని అక్కడి సిబ్బంది ఎమ్మెల్యేకి వివరించారు. దీనిపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని" డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, నాదర్గుల్ మరియు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హెూం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హెూమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు ,హెూమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు

## అంబులెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 19, మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)అంబులెన్స్ వాహనాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి. 108,102, వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 108,102, వాహనాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, క్వాలిటీ ఆఫీసర్ వెంకట్, జగిత్యాల జిల్లా మేనేజర్ ఐలయ్యతో కలిసి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ముందుగా 108 వాహనాన్ని తనిఖీ చేసి వైద్య పరికరాల నిర్వహణ రిజిస్టర్లను, అనంతరం102 వాహనాన్ని తనిఖీ చేసి గర్భిణులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఉమ్మడి జిల్లా మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలను గర్భిణులకు, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా పని చేయాలని, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా 108,102 వాహన సిబ్బంది జనగారి అశోక్,జుంజుపెల్లి అరుణ్, కుమార్ ప్రశాంత్,కు పరికరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాత బస్టాండ్ కు బస్సు రావాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ కు బస్సులు రావాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని ఇబ్రహీంపట్నం బస్సు డిపో నుండి బస్సులు రాకపోకలు సాగించేక్రమంలో బస్సులు మున్సిపాలిటీ కార్యాలయ సమీపంలోని పాత బస్టాండ్ కు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో బస్సు డిపో ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ముత్యాల మహేందర్ మాట్లాడుతూ పాత బస్టాండ్ కు బస్సులు రావాలని పలుమార్లు డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అలాగే గురువారం రాత్రి అంబేద్కర్ చౌరస్తా లో ఆగిన బస్సు డ్రైవర్ ను బస్సు పాత బస్టాండ్ వెళ్లాలని అడిగితె, దురుసుగా మాట్లారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బస్సులను పాత బస్టాండ్ కు నడపాలని, డిపో మేనేజర్ వెంటనే స్పందించి పాత బస్టాండ్ కు వచ్చేవిధంగా హామీ ఇచ్చి, వెంటనే బస్సు డ్రైవర్స్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాయిని సత్యనారాయణ, కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, ఆడెపు రాఘవేంద్ర స్వామి మున్సిపల్ కార్యదర్శి, శ్రీనివాస్ యాదవ్ మున్సిపల్ ప్రెసిడెంట్, ఆకుల సంతోష్, మైలారం శివ, వనం నరేష్, అజయ్, యువ మోర్చా అధ్యక్షులు కంబాలపల్లి శశిధర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల సాయిరాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలంలో బుడ్డ రెడ్డిగూడెం .తేనేపల్లి తండా, జిన్నాయి చింత గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యకు ప్రభుత్వం అనుమతించిందని మండల విద్యాధికారి నోముల యాదగిరి తెలిపారు. ఈ పాఠశాలలో విద్యాబోధనకుగాను ఆసక్తి గల మహిళ అభ్యర్థుల నుంచి తాత్కాలిక పద్ధతిలో ఇన్ స్టాక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు.ఇన్స్టక్టర్ కు ఇంటర్మీడియట్ విద్యార్హత, ప్రైమరీ విద్యను బోధించుటలో అనుభవం ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. 18 నుంచి 44 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలని, ఎస్సీ ఎస్టీ, బీసీలకు 5 ఏళ్ల సడలింపు, వికలాంగులకు 10 ఏళ్ల వయసు సడలింపు ఉంటుందని తెలిపారు. ఆయాకు ఏడో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి స్థానికులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఇన్ స్ట్రక్టర్ కు 8000, ఆయాకు 6000 గౌరవ వేతనం ప్రతినెలా ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ లోగా మండల విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు

## ఏఈ చక్రపానికి ఉత్తమ ఇంజనీరింగ్ అవార్డు



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. భారతరత్న డాక్టర్ మోక్షగుండం వెంకటేశ్వరయ్య జయంతి సందర్భంగా మహేశ్వరం ఏఈ చక్రపానికి ఉత్తమ ఇంజనీరింగ్ అవార్డు వచ్చినందుకు మహేశ్వరం మండల్ విద్యుత్ ఏ ఈ చక్రపాణి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్‌చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.అలాగే పలు కుల సంఘం భవనాలకు, అంగని వాడి కేంద్రాలకు, మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.. మల్యాల లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, దారం ఆది రెడ్డి, లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, శనీగరపు తిరుపతి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మేక లక్ష్మణ్, సింగల్ విండో చైర్మన్లు చంద్రశేఖర్, ముత్యాల రామలింగ రెడ్డి, మిట్టీ శ్రీనివాస్, కనకట్ల జలంధర్ కోలా కాని మారుతి, ముప్పరపు సాగర్, సంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, నాగుల పేట సంజీవ్, హరినాథ్, నులుగొండ సురేష్, ప్రసాద్ ,ఎండి ఇమామ్, మరాటి లక్ష్మీనారాయణ, సుల్తాన్ సుదర్శన్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి, యాగండల సుమన్ గౌడ్, కిషన్ రెడ్డి,సుల్తాన్ లచ్చయ్య, తిరుపతి, రమేష్ నరసయ్య, ముద్దం శ్రీనివాస్, నరేష్, రాశ్వర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.







## స్మశాన వాటికలో పనులను పర్యవేక్షించిన పారిజాత నరసింహారెడ్డి

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ స్మశాన వాటికలను మాజీ మేయర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పరిశీలించారు.గతంలో కౌన్సిల్‌లో ఆమోదించబడిన తీర్మానాలకు అనుగుణంగా చేపట్టిన పనులు,ఇంకా పూర్తి చేయవలసిన పనులను అధికారులతో సమీక్షించారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం,గేటు ఏర్పాటు,చెట్లతో కూడిన పరిసరాల శుభ్రత, మిగిలిపోయిన సీసీ రోడ్డు పనుల పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి,డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ రైల్వే స్టేషన్ నందు 'స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం'



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:సికింద్రాబాద్ భారత స్కౌట్స్ %ఽ% గైడ్స్ డివోసి ఆదేశాల మేరకు ప్రశాంత్,ఏలియా ఆధ్వర్యంలో జనగామ రైల్వే స్టేషన్ నందు 'స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం'ను ప్రారంభించారు.దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ ధ్యేయంతో చేపట్టబడింది.సమాజంలోని ప్రతి ఒక్కరు చైతన్యవంతులై ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.ప్రత్యేక కార్యక్రమం వాక్‌థాన్ నిర్వహించగా,19న 'శ్రమదానం %-% ఒక రోజు, ఒక గంట, అందరం కలిసి' అనే కార్యక్రమంలో రైల్వే ఉద్యోగులు పాల్గొననున్నారు.భారత స్కౌట్స్ %ఽ% గైడ్స్ సహకారంతో జనగామ రైల్వే స్టేషన్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ం ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.స్టేషన్ పరిసరాల్లో మరింత శుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నక్క తిరుపతి యాదవ్,హాఫిజ్,బుకింగ్ క్లర్క్ సంతోష్,రేణుక,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## హన్మంతాపూర్ పాఠశాలకు క్రీడా దుస్తుల వితరణ

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట రూరల్:మండలంలోని ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దాత లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ పజ్జురి జయహరి పాఠశాలలో చదువుతున్న 48 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆటలాడే సమయంలో సౌకర్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో వీటిని అందజేశారని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయం అని,పది మందికి సహకరించే తపన మనిషిలో ఉంటేనే జన్మత సార్థత చేకూరుతుందని, తృప్తినిస్తుందని దాతలు విద్యార్థులకు అందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని క్రియేటివ్ని పెంచుతుందన్నారు.ప్రతి సంవత్సరం తన సొంత ఊరి పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షులు బండ దయాకర్,కార్యదర్శి సిహెచ్ బాబు,ట్రెజరర్ కాసం సుకుమార్,గ్రామ పెద్దలు పగడాల నర్సయ్య,కాల్వ అశోక్,ఈదునూరి సత్తయ్య, వల్లాల లక్ష్మయ్య,ఇరిగి యాదగిరి,పండుగ అంజయ్య,ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యావతి, గుర్రాల కరుణాకర్,అంగన్వాడి టీచర్లు మమత,సంధ్య ఆయాలు అనిత,స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అండర్ -14, అండర్-17 సెలక్షన్ క్రికెట్ టీం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్ పృథ్వీ క్రికెట్ గ్రౌండ్ జన్వాడలో శుక్రవారం నిర్వహించారు. చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాల పాఠశాలలకు చెందిన విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అండర్ -14, అండర్ -17 బాలురను సెలెక్ట్ చేశారు. శంకర్‌పల్లి జోనల్ తరఫున సెలెక్ట్ అయిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారన్నారని జోనల్ సెక్రెటరీ పిడి ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో పీడీలు బసవరాజ్, శంకర్, అరుంధతి, పల్లవి, నాగ సంధ్య, అనురాధ, మల్లేష్, రవీందర్, శ్రీనివాస్, ఆనంద్, అశోక్, ప్రవీణ్ ఉన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల ముట్టడి విజయవంతం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:పెన్షన్లు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నేడూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6వేల పెన్షన్, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు 4వేల పెన్షన్ పెంచుతామని చెప్పి, అధికారం చేపట్టి 22 నెలలు కావస్తున్న నేటికీ పెంచకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాలలో నిరసనలు జరుగుతుంటే ప్రభుత్వానికి చలనం లేకుండా పోయిందని తెలిపారు.నేడు గ్రామపంచాయతీ ముందు వందలాదిమంది పెన్షన్దారులతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారు.



## బీసీ నాయకులు డా.బిక్షపతి ని అభినందించిన తీన్మార్ మల్లన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరి శంకర్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులందరికి జనగామ జిల్లాలో ఘనంగా స్వాగతం పలికి పార్టీ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లాకి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరినీ సన్మానించిన చెరుకూరి మౌనిక యాదవ్,మంద దిలీప్ కుమార్,చిర్ర వీరస్వామి, వల్లాల భానుచందర్,ముక్క విష్ణు తదితరులు ఉన్నారు.తదనంతరం జనగామ జిల్లాలోని బీసీ నాయకులతో చర్చించడం జరిగింది.ఇట్టి చర్చలో భాగంగా బీసీ నాయకులు డాక్టర్ మాచర్ల బిక్షపతి ని మల్లన్న అభినందించారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం



షాద్ నగర్. సెప్టెంబర్ 19(మన సాక్షి గొంతుక)షాద్‌నగర్ పట్టణంలో విద్యార్థుల క్రీడా ప్రతిభ మరోసారి వెలుగుచూసింది. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని 20 పాఠశాలలకు చెందిన 550 మంది విద్యార్థులు పాల్గొన్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి మండల స్థాయి పోటీలు రెండు రోజులపాటు (సెప్టెంబర్ 18, 19) ఉత్కంఠభరితంగా జరిగి ఘనంగా ముగిశాయి.వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి ఆటలలో 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పోటీ పడి తమ ప్రతిభను చాటారు. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఈఓ మనోహర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినితో కలిసి విజేతలైన



విద్యార్థులకు ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేశారు.ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ …క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పునాది. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలలోనూ ముందుకు రావాలి. గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే పోటీల నిర్వహణలో మౌలిక వసతులు కల్పించి సహకరించినందుకు పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినికి ఆయన ప్రత్యేకంగా అభినందించి ఘనసత్కారం చేశారు. క్రీడా రంగానికి సామాజిక బాధ్యతతో ముందుకు రావడం సమాజానికి ఆదర్శనీయమన్నారు.క్రీడలు కేవలం ఆటపాటలు కాదు, అవి ఓర్పు, క్రమశిక్షణ, జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ మేటి కావడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రతి ఆటలో గెలుపు, ఓటమి సహజమే కానీ క్రీడాస్ఫూర్తి మాత్రం జీవితానికి పాఠమవుతుంది.ఈ కార్యక్రమంలో ఇండియన్ హైడ్స్ డైరెక్టర్స్… మహేష్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ , (ఎస్ జి ఎఫ్) షాద్‌నగర్ జోన్ సెక్రటరీ వి. బాలయ్య, మాజీ జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, లక్ష్మణ్, సంగీత, సుజాత, శ్రీలత, చంద్రశేఖర్, రవికుమార్, నర్మద, రాధిక , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఓసిలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

3.40 లక్షల రూపాయల సహాయం లబ్ధిదారులకి అందజేత

షాద్ నగర్. సెప్టెంబర్ 19(మన సాక్షి గొంతుక)కొదుర్గు :ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులు మరియు ఎల్ఓసిలు లబ్ధిదారులకు అందజేశారు. కొందుర్గు మండలం వెంకిర్యాల్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి, టేకులపల్లి గ్రామానికి చెందిన డి. జ్యోతిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు స్థానిక నాయకుల చేతుల మీదుగా అందించారు.అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపూర్ మండలానికి చెందిన ఏ. కురుమన్నకు రూ.2,00,000 ఎల్ఓసి, చిన్నచింతకుంట మండలానికి చెందిన కే. రాముల నాయక్‌కు రూ.1,10,000 ఎల్ఓసి మంజూరయ్యాయి.కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పీఏసీసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ జెడ్పిటిసి వారసుడు రామకృష్ణ, సీనియర్ నేత రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజా రామేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య, బాబురావు, నర్సింహ, వెంకటేష్, శేఖర్, మనయ్య తదితర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



# జనగామలో పర్యటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) వ్యవస్థాపకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం జనగామ లో పర్యటన చేశారు.పార్టీ స్థాపించిన మొదటిసారిగా జనగామ కు విచ్చేసిన సందర్భంగా మల్లన్న జిల్లాలోని పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు.అనంతరం ఆయుష్మాన్ హాస్పిటల్ డాక్టర్,మాజీ కల్నన్ మాచర్ల బిక్షపతిని కలిసి శాలువా కప్పి సన్మానించారు.పార్టీ ఆవిర్భవించిన మొట్టమొదటిసారిగా రాష్ట్ర కార్యవర్గం జనగామ జిల్లాకి విచ్చేసిన సందర్భంగా టిఆర్పి రాష్ట్ర కార్యవర్గమైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు సుదగాని హరీష్ శంకర్ గౌడ్,మాదం రజిని కుమార్ యాదవ్,టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వట్టే జానయ్య యాదవ్,సంగం సూర్యా రావు,పల్లబోయిన అశోక్ ముదిరాజ్,జ్యోతి సండాల్,వేములవాడ మదన్ మోహన్ చారి,లింగాల గంగాధర్,టిఆర్పి కోశాధికారి కలివేముల మధు,ఉప కోశాధికారి కొకలకొండ మనోజ్,టిఆర్పి కార్యదర్శులు భావన వెంకట్,బస్వాపురం నగేష్ ముదిరాజ్,బుస్సాపూర్ శంకర్,ప్రసన్నకుమారి,శివవీర్ రెడ్డి,ప్రవీణ్,గద్వాల్ రమేష్ యాదవ్ లను తదితరులను టిఆర్పి నాయకురాలు చేరుకూరి మౌనిక యాదవ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు గాడిపెల్లి యాకన్న,చిర్ర వీరస్వామి,మంద దిలీప్,ఊదరి సతీష్,సునీల్, గండి ప్రవీణ్,జనగామలోని పలువురు నాయకులు జి.కృష్ణ,నర్సింహా చారి,దిగ్గోజు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న పేషంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా డెంగ్యు,మలేరియా వ్యాధులు వ్యాపించిన తరుణం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ ని శుక్రవారం సందర్శించి రోగులకు సరి అయిన వైద్యం అందించాలని కోరుతూ వారిని పరామర్శించి,వారికి ధైర్యాన్ని చెప్పి,అక్కడి వసతులు గురించి డాక్టర్ లని అడిగి తెలుసుకొవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏరియా హాస్పిటల్ వ్యాధి గ్రస్తులతో నిండిపోయింది.బెడ్స్ సరిపోక రోగులకు బయట వార్డు లోనే వైద్యం చేస్తున్నారు.సరిపడా బెడ్స్ వేసి నాణ్యమైన మందులు చేకూర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి,బీజేపీ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్,ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్,కేశపురం రవిరాజ్,తోకల హరీష్,చంద్రయ్య,రాజు పాల్గొన్నారు.



# మండలంలో క్వాక్ క్లినిక్‌పై దాడి

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలోని ఒక క్వాక్ క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు.ఈ సందర్భంగా అమ్మకానికి అక్రమంగా నిల్వ ఉంచిన వివిధ రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు.వైద్య అర్హతలు లేకుండా అక్రమంగా నడుపుతున్న క్లినిక్‌పై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఇలాంటి క్వాక్ క్లినిక్‌లకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, అనుమతి ఉన్న ఫార్మసీలు, ఆస్పత్రుల ద్వారా మాత్రమే ఔషధాలు కొనుగోలు చేయాలని సూచించారు

# కొందుర్గు దర్గాలో ఉర్సు ఉత్సవాలు



షాద్ నగర్. సెప్టెంబర్ 19(మన సాక్షి గొంతుక)కొందుర్గు మండల కేంద్రంలోని దర్గాలో జరుగుతున్న పవిత్ర ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "కొందుర్గు దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. అల్లా దయతో ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలుకలగాలనికోరుకుంటున్నాను"అనిఆకాంక్షించారు.కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పీఏసీసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ జెడ్పిటిసి వారసుడు రామకృష్ణ, సీనియర్ నేత రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య, బాబురావు, నర్సింహ, వెంకటేష్, శేఖర్, మనయ్య తదితర నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమాలు




(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం 19.09.2025, జల్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ %-% 2025 కార్యక్రమంలో భాగంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కోటి విద్యాలయ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ స్వీకరించి,తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నారు.అదనంగా శ్రీరాం కాలనీలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించి,పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.స్వచ్ఛత హీ సేవ %-% 2025 కేవలం శుభ్రత చర్య మాత్రమే కాకుండా,ఆరోగ్యకరమైన మరియు సుస్థిర భారత నిర్మాణానికి ఒక ఉద్యమమని భావించాలి.ప్రతిజ్ఞ,ర్యాలీ వంటి కార్యక్రమాలు ప్రజల్లో సమూహ చైతన్యాన్ని పెంపొందించడమే కాక, రాబోయే తరాల కోసం పరిశుభ్రమైన భవిష్యత్తును నిర్మించేందుకు తోడ్పడతాయి.ఈ కార్యక్రమంలో కమిషనర్, మేనేజర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని జల్‌పల్లి పురపాలక సంఘం కమిషనర్ శ్రీ బీ. వెంకట్రామ్ తెలిపారు



# బతుకమ్మ కమిటీ మరియు దసరా ఉత్సవ కమిటీ స్థల పరిశీలన

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):బతుకమ్మ కమిటీ మరియు దసరా ఉత్సవాలు శివనగర్ లోని 34,35,36 డివిజన్ లోని స్థల పరిశీలన చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినారు కమిటీ వారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్,కుమారస్వామి మరియు మూడు డివిజన్లో ముఖ్య నాయకులు మెరుగు అశోక్ గడ్డం రవి,రేణుకుంట్ల శివ,సంఘీ ఎలేందర్,చిన్న పటేల్,గడ్డం సుధాకర్ ఇంకా చాలామంది ముఖ్య నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్/మోటకొండూర్:మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులందరికీ మాజీ సర్పంచ్ జన్నె సిద్దులు ఐడెంటిటీ కార్డులను అందించుటకు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించారు.శుక్రవారం రోజున ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐడెంటిటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హాజరైన మండలం విద్యాధికారి కె.రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు పెద్దమనసుతో ముందుకు వచ్చి,ఐడెంటిటీ కార్డులను సమకూర్చిన జన్నె సిద్దులు ని ప్రత్యేకంగా అభినందించారు.దాత జన్నె సిద్దులు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులుంటారని,నాణమైన విద్య అందుతుందని తెలుపుతూ,ఇందులో చదివే పిల్లలు ఎవరికీ ఏమాత్రం తీసిపోరని,ఇలాంటి విద్యార్థులకు చేసే చిన్న సహాయమైనా వారి బంగారు భవిష్యత్తుకు దారితీస్తుందని కనుక తనతో పాటు ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు సహాయసహకారాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తే బాగుంటుందని ఆకాంక్షించారు.మండల విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి,ఎపిపిసి చైర్మన్ మరియు ఉపాధ్యాయ బృందమంతా కలిసి ధాత జన్నె సిద్దులు ను ఈ సందర్భంగా సత్కరించారు.కార్యక్రమంలో ఎపిపిసి చైర్మన్ బబితా,ఉపాధ్యాయులు లోకేష్ కుమార్,నరేందర్, వెంకటేశ్వర్ రెడ్డి,గోవర్ధన్, శ్రీదేవి,ప్రాథమిక పాఠశాల హెచ్.యం రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో రక్తదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన వారోత్సవాల సందర్భంగా లయన్స్ జిల్లా 320 %ఖీ% గవర్నర్ డా.చంద్ర శేఖర్ ఆర్య మరియు వారి సతీమణి డా . రాజేశ్వరి ల పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అద్వర్యం లో లయన్ బైరుగౌతమ్ తన 20వ సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా మొదటిసారి రక్తదానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో రక్తదానం చేయడం పై అవగాహన వచ్చినందుకు అలాగే రక్తదానం చేసినందుకు రక్తదాతను అభినందించారు.అలాగే ఇలాంటి పిల్లలను చూసి యువత ఎంతో స్ఫూర్తి పొందాలని అలాగే రక్తదానం చేసి వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు,బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు కరుణాకర్ రాజు,మోర్తాల దివ్య రక్త దాతలకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు

# తాగునీటి అవసరాల కొరకు నూతన బోర్ మోటార్ ప్రారంభం



మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 19 మహమ్మదాబాద్, ప్రతినిధి :మహమ్మదాబాద్ : శుక్రవారం నాడు బీజేపీ జిల్లా నాయకులు కురువ కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను గ్రామ ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ బోర్ మోటార్ ఏర్పాటుకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ఎంపీ నిధుల ద్వారా ఆర్థిక సహాయం లభించింది.ఈ సందర్భంగా కురువ కృష్ణ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఎంపీ గారి సహకారం ఎంతో విలువైనది. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతాం. ప్రజలు కమలం వైపు ఉండి, అభివృద్ధికి తోడ్పాటు అందించాలి" అని అన్నారు.అలాగే ఆయన ఇటీవల జీఎస్టీ తగ్గింపు వల్ల మధ్యతరగతి ప్రజలకు పెద్ద మేలు జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు వెంకటేష్, బాలరాజు, ఆంజనేయులు, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



షాద్‌నగర్, సెప్టెంబర్ 19 (మన సాక్షి గొంతుక):తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు.శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. మహిళలతో కలిసి ఆయన స్వయంగా బతుకమ్మ ఆడడం విశేషంగా నిలిచింది.విద్యార్థులకు ప్రోత్సాహంఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్నాయని, ఈసారి మరింత విశేషంగా నిర్వహించేందుకు తాను తోడ్పాటు అందిస్తానని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక, విద్యా రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులకు సొంత ఖర్చుతో నగదు సహాయం అందించారుకాంగ్రెస్ మహిళా నాయకులకు పిలుపుకాంగ్రెస్ మహిళా నాయకులు ముందుండి ఈ వేడుకలను ఘనంగా జరిపించాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఖదీర్, పురుషోత్తం రెడ్డి, వర్షా గౌడ్, కరుణాకర్, రాజేష్ గౌడ్, అందె శ్రీకాంత్, రవితేజ, అక్రమ్, నరేందర్, సాయి వంశీ, వెంకట్ చారి తదితరులు పాల్గొన్నారు.



# పొన్నాల లక్ష్మయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన బారాస జిల్లా నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య ను వారి నివాసం జూబ్లీహిల్స్ లో బారాస జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు ఎండి.మాజిద్,దానంపల్లి మాజీ సర్పంచ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు బుడిగే గురువయ్య గౌడ్,నాగమల్ల శ్రీనివాస్, సుల్తాన్ గోవిందరెడ్డి,రఘు ఠాగూర్,కూరపాటి మధు,సౌద మహేష్,ఎండి ఫయాజ్,మదూర్ రాజు తదితరులు ఉన్నారు.




# ఏసీపీ లక్ష్మీనారాయణ సారథ్యంలో విస్తృత సోదాలు

షాద్ నగర్. సెప్టెంబర్ 19(మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం పోలీసులు భారీ నాకాబంది నిర్వహించారు. ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చటాన్‌పల్లి, రైల్వే గేట్, బస్టాండ్ వద్ద విస్తృత తనిఖీలు జరిగాయి. వాహనాలను ఆపి చెక్ చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, వ్యక్తుల వివరాలు సేకరించారు.తనిఖీల్లో నిషేధిత గుట్కా అమ్మకాలు, ఆరుబయట మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలపై కేసులు నమోదు చేశారు. మొత్తం మూడు ఎక్సైజ్ కేసులు, మూడు గుట్కా కేసులు, 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, నాలుగు ఆరుబయట మద్యం సేవించిన కేసులు నమోదు చేసినట్లు పట్టణ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.ఈ నాకాబందీలో సీఐ విజయ్‌కుమార్, రూరల్ సీఐ నర్సయ్య, డీఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, ఎస్సైలు, ఏఎస్‌ఐలు, భారీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ %–% "శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ కమిషనర్, శంషాబాద్ డీసీపీ ఆదేశాల మేరకు నాకాబంది చేపట్టాం. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం" అని హెచ్చరించారు.



# వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..!

## తిరుమలలో విఐపీ బ్రేక్ దర్శనం చేసిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

శంషాబాద్, సెప్టెంబర్ 19 (మన సాక్షి గొంతుక): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.శుక్రవారం తెల్లవారుజామున తిరుమలలో విఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిన్నిగోల్కొండ సొసైటీ బ్యాంకు చైర్మన్ బొమ్మ దౌణాకార్ గౌడ్, బూర్గు లక్ష్మారెడ్డి, అనేగౌని శ్రీధర్ గౌడ్, కామోనిబాయి వెంకటేష్, చంద్రన్ గుట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థన,

తనతో పాటు వచ్చిన స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండల ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారి ఆశీస్సులు కోరుకున్నాను" అని ఆయన తెలిపారు.



# ఘనంగా కత్తి నెహ్రూ పదవి విరమణ మహోత్సవం

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 19 (మన సాక్షి గొంతుక )మండలంలోని పైనంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కత్తి నెహ్రు గౌడ్ శుక్రవారం పదవి విరమణ మహోత్సవాన్ని తోటి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించినారు 1996లో ఉపాధ్యాయ పదవిని చేపట్టిన నెహ్రూ ఎన్నో వడుదుడుకులని ఎదుర్కొని సామాజిక కార్యక్రమాలలో పాల్గొని తన ఉద్యోగం రాకముందే పలువురి ఉద్యోగాల కోసం పోరాటం చేసి 400 మందికి డీఎస్సీలో ఉద్యోగ ఉన్నతి కల్పించడంలో ముందడుగు వేసినారు ఆనాటి ప్రభుత్వాలు ఉపాధ్యాయ పోస్టుల డిఎస్సీ నోటిఫికేషన్కు వెనుక ముందు ఆడుతున్న తరుణంలో ఉద్యమ బాట బట్టి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకై బాటలు వేసినారు పుట్టుకతోనే సామాజిక సేవా గుణంతో వచ్చే ఆనవాయితీగా తల్లిదండ్రుల నుండి వచ్చిన తెగువ ఉద్యమ భావుటకు నాంది పలికింది ఆనాటి నుండి నేటి వరకు తాను ఉద్యోగ చేస్తూనే సామాజిక కార్యక్రమాల పట్ల మంత్రముగ్ధుడై నిరుద్యోగ యువతకై తన వంతు బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినాడు తల్లిదండ్రుల రక్షణ కరువైన తన చిన్నాన్న పెద్దనాన్న కుమారులతో సలహాతో మక్కువని దీక్షతో ఉద్యోగం సాధించి తన చిరకాల కోరికను నెరవేర్చుకున్నాడు అంతటితో ఆగకుండా ఉద్యమ బాటలో ఉపాధ్యాయ జేఏసీ లో ప్రధాన పాత్ర పోషించి ఉపాధ్యాయ ఉద్యమ పట్ల ప్రథమ భూమికను పోషించినాడు తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో మైలురాళ్లు అన్నింటిని అధిగమించి 1997 ఆగస్టు 14న ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి సుదీర్ఘంగా 28 సంవత్సరాలు ఏజెన్సీ లతో పాటు జిల్లాలో పలు గ్రామాలలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి నేడు ఉద్యోగ విరమణ చేయటం తోటి ఉపాధ్యాయులను వదిలిపెట్టి వెళుతున్నందుకు ఎంతో బాధగా ఉందని వాపోయిన ఎంతోమంది విద్యార్థులను ఓనమాలతో తీర్చిదిద్ది ప్రయోజకులుగా చేసిన ఘనత కత్తి నెహ్రూ గౌడ్ కి ఉన్నది ఉపాధ్యాయ వృత్తి చేస్తూనే సామాజిక మధ్యమ సేవలలో పాల్గొని పలువురి ప్రశంసలు కూడా అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమోహన్, పైనంపల్లి హెడ్మాస్టర్ పార్థసారథి, పి ఆర్ టి యు స్టేట్ బాధ్యులు హుస్సేన్, తిరుమలాయపాలెం యుటీఎఫ్ అధ్యక్షులు కేశ్య, టీపీటీఎఫ్ అధ్యక్షులు వెంకట రాములు, యుటిఎఫ్ కార్యదర్శి రవిబాబు, హై స్కూలు, ప్రైమరీ హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సార్ చెప్పండి భద్రకాళి, రాజు, నాగేశ్వరి, సుల్తానా, మరియు మిత్రులు మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.